ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05-09-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ స్వయం సమృద్ధికి తోడ్పడే తదుపరి తరం సంస్కరణలు ఆగబోవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
2. స్వదేశీ ఉత్పత్తుల్ని ప్రోత్సహించే ప్రచారానికి ఉపాధ్యాయులు నాయకత్వం వహించే హోం వర్క్ చేయాలని, ఇంటి నుంచి స్వదేశీ వస్తువులనే తెచ్చేలా విద్యార్థుల్ని ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో అంతర్జాతీయ అంశాల్లో భారత్, యూరోపియన్ యూనియన్ వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి చర్చించారు.
4. ఉక్రెయిన్ భద్రతకు హామీగా ఉంటామని 26 యూరప్ దేశాలు ప్రకటించాయి.

**PM - GST**

దేశ స్వయం సమృద్ధికి తోడ్పడే తదుపరి తరం సంస్కరణలు ఆగబోవని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్పష్టంచేశారు. దేశ స్వాతంత్ర్యం తర్వాత చేపట్టిన అతిపెద్ద ఆర్థిక సంస్కరణగా ఆయన అభివర్ణించారు. వస్తు సేవల పన్ను జీఎస్టీ 2.0 అనేది దేశ వృద్ధికి మద్దతుగా నిలిచే డబుల్ డోస్ అని చెప్పారు.

**బైట్ ... డబుల్ డోస్**

తాజా సంస్కరణలతో మరింత వేగంగా ఆత్మనిర్భర్ భారత్ సాకారమవుతుందని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీలో సవరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ముఖ్యంగా చిరు వ్యాపారులు , రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందన్నారు. పేదలు గరిష్ఠంగా పొదుపు చేసేలా, వారి జీవితాలు మెరుగుపడేలా తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో దీపావళి పండుగ ముందే వచ్చిందన్నారు.

**బైట్... దీపావళి**

సామాన్యుల జీవితాలను మెరుగుపరచడం , ఆర్థికరంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా శ్లాబుల్ని హేతుబద్ధీకరించామని ప్రధాని తెలిపారు. ఈ సంస్కరణలను పంచరత్నాలతో పోల్చారు.

**బైట్**

1.సరళతర పన్ను వ్యవస్థ, 2.పౌరుల జీవన నాణ్యత మెరుగుపరడం 3.వినిమయానికి ఊతం-వృద్ధి 4.పెట్టుబడుల్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించడం 5.వికసిత భారత్ కోసం సహకార సమాఖ్యతత్వాన్ని బలోపేతం చేయడం అనేవి పంచరత్నాలుగా వివరించారు. ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి తగిన స్థానం ఇవ్వాలంటే సకాలంలో మార్పుల్ని తీసుకురావాల్సిందేనని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

**PM - HOME WORK**

స్వదేశీ ఉత్పత్తుల్ని ప్రోత్సహించే ప్రచారానికి ఉపాధ్యాయులు నాయకత్వం వహించే హోం వర్క్ చేయాలని, ఇంటి నుంచి స్వదేశీ వస్తువులనే తెచ్చేలా విద్యార్థుల్ని ప్రోత్సహించాల ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా , వోకల్ ఫర్ లోకల్ ' నినాదాలను సాకారం చేయాలని కోరారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలతో ఆయన నిన్న న్యూఢిల్లీలో మాట్లాడారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయని తెలిపారు.

పాఠశాలల్లో స్వదేశీ దినోత్సవం , స్వదేశీ వారోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వదేశీ ఉత్పత్తులపై విద్యార్థులు గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించాలని, ఇలాంటి కార్యకలాపాలు పౌరుల్లో వాటిపై సానుకూలత పెంపొందిస్తాయ ని చెప్పారు. స్వదేశీ వస్తు వినియోగాన్ని విద్యార్థి దశలోనే నేర్పాల న్నారు. మన దేశంలో తయారైన వస్తువులు, మన కార్మికుల శ్రమతో రూపొందిన , మన దేశ మట్టిలోని పరిమళంతో నిండినదే స్వదేశీ అని ప్రధాని తెలిపారు . ప్రతి దుకాణంలోనూ స్వదేశీ బోర్డు పెట్టాల ని, ఇది స్వదేశీ వస్తువు అని గర్వంగా చెప్పాలన్నారు. జడపిన్నులు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలని చెప్పారు. ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నా మని, ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చని ప్రధాని చెప్పారు.

**NSD**

**బ్రేక్**

## REV. PM EU:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో సంయుక్తంగా టెలిఫోన్ లో మాట్లాడారు. అంతర్జాతీయ అంశాల్లో భారత్, యూరోపియన్ యూనియన్ వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి చర్చించారు. వాణిజ్యం, టెక్నాలజీ, పెట్టుబడులు, సుస్థిరత, రక్షణ, భద్రత రంగాలపై చర్చించారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ముగిసి శాంతి నెలకొనేందుకు భారత్ మద్దతిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని చెప్పారు.

## NSD

## SHIVRAJ-PUNJAB VISIT

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పంజాబ్ లోని అమృత్ సర్, గుర్దాస్ పుర్ జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, బాధితులను, రైతులను పరామర్శించారు. ఆయన వెంట రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టు ఉన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ అమృత్ సర్ లో మాట్లాడుతూ.. దేశంలో మానవీయ సేవ చేయడంలో పంజాబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అయితే ఈనాడు రాష్ట్రం వరదల వల్ల గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందని, అనేక గ్రామాలు, పొలాలు నీట మునిగాయని, జనజీవనం అస్తవ్యస్తం అయిందని విచారం వ్యక్తం చేశారు. వరద పరిస్థితిని పరిశీలించేందుకు తనను ఈ రాష్ట్రానికి పంపారని, పంజాబ్ కు కేంద్రం పూర్తి సహాయం అందిస్తుందని తెలిపారు.

**బైట్ ... చౌహాన్**

NSD

**GADKARI - ROAD SAFETY**

రోడ్డు భద్రతలో విద్యార్థులకు ప్రాంతీయ భాషల్లో అవగాహన కల్పించడం ద్వారా వారికి పౌర బాధ్యతలను అలవాటు చేయడం కీలక అంశమని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఏడవ విడత ఫిక్కి రోడ్డు భద్రతా అవార్డుల సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని పాఠశాలలు, కళాశాలలో ప్రాంతీయ భాషల్లో రోడ్డు భద్రతా పాఠ్యాంశాలు బోధించేందుకు తమ మంత్రిత్వ శాఖ విద్యా మంత్రిత్వ శాఖతో సమన్వయం అవుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు సమిష్టి బాధ్యత వహించాలని ఇందుకోసం ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు. దేశంలో 66 శాతం రోడ్డు ప్రమాద మరణాలు 18-45 మధ్య వయస్సు వారి విషయంలోనే సంభవిస్తున్నాయని వివరించారు.

NSD

**NIRF:**

కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ NIRF ఇండియా ర్యాంకింగ్స్ - 2025ను విడుదల చేశారు. మొత్తం కేటగిరీ ర్యాంకింగ్‌స్ లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ IIT మద్రాస్ - అగ్రస్థానంలో ఉండగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మేంద్ర ప్రధాన్.. 2014-15లో ఉన్నత విద్యా రంగంలో 3.5 కోట్ల కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, ఇప్పుడు వారి సంఖ్య 4.5 కోట్లకు పెరిగిందని చెప్పారు. 2030 నాటికి ఈ సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ IIT హైదరాబాద్ - 12వ స్థానాన్ని కైవసం చేసుకోగా, హైదరాబాద్‌లోని NALSAR యూనివర్సిటీ 'లా' విభాగంలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది.

NSD

**NADDA - HEALTH GST REFORMS**

జీఎస్టీ సంస్కరణలు ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గిస్తాయని, ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు పేదలు, మధ్య తరగతి ప్రజల పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయని నడ్డా సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. క్యాన్సర్, మరికొన్ని అరుదైన వ్యాధుల చికిత్సతో సహా ప్రాణాలను కాపాడే 36 ఔషధాలపై జీఎస్టీని పూర్తిగా తగ్గించామని అన్నారు. జీఎస్టీని ఆరోగ్యం, జీవిత బీమా నుండి మినహాయించామని నడ్డా అన్నారు. మందులు, వైద్య పరికరాలు, డయాగ్నోస్టిక్స్ పై కూడా అందరికి సరసమైన ఆరోగ్య సంరక్షణ దిశగా ఇదొక పెద్ద ముందడుగని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**WEST COALITION UKRAIN**

ఉక్రెయిన్ భద్రతకు హామీగా ఉంటామని 26 యూరప్ దేశాలు ప్రకటించాయి. పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో యూరప్ నేతల తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్ కు కావాల్సిన భద్రతా హామీల గురించి చర్చించారు. అమెరికా తరఫున ఈ భేటీలో ఆ దేశ ప్రత్యేక రాయబారి విట్కాఫ్ పాల్గొన్నారు. సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ నేతృత్వం

వహించారు. ఈ సందర్భంగా మెక్రాన్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ భద్రతకు యూరప్ హామీగా ఉంటుందన్నారు. శాంతిచర్చలు ఫలించి రష్యాతో యుద్ధం ఆగిపోతే, ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించడానికి 26 ఐరోపా దేశాలు సిద్ధంగా ఉన్నాయని మెక్రాన్ తెలిపారు. ఉక్రెయిన్‌కు సుదీర్ఘ శ్రేణి క్షిపణులను సరఫరా చేయాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయం తీసుకున్నట్లు స్టార్మర్ తెలిపారు.

**NSD**

**SHUKLA: ABHISHEK MP-I 05.09.2025**

**PM – GST**

Prime Minister Narendra Modi has described the rationalisation of Goods and Services Tax (GST) as the biggest reform since Independence. Mr Modi said, the move is expected to put money in the pockets of the middle class by slashing tax on multiple items and scrapping it altogether for crucial items including bread and life saving drugs. Prime Minister was interacting with award winning teachers in New Delhi yesterday. Mr Modi said, the two tax slabs will come into effect from September 22 -- the first day of Navratri. People will start benefiting from first day of Navratri and this time, Dhanteras will be more vibrant, he said. Mr Modi said, he had promised "double dhamaka" of next-generation GST reforms before Diwali and Chhath from the ramparts of the Red Fort. Prime Minister said, without timely changes, we cannot give our country its rightful place in today's global context. He said, the GST reforms incorporated "Panch Ratna" (five gems) - simpler tax system, better quality of life for citizens, boost for consumption and growth, encouraging investments and job creation through ease of doing business and strengthening cooperative federalism for developed India - to the country's economy. The rationalization of GST, announced by the GST Council on Wednesday, has slashed taxes on multiple items -- including food, medicines, essential items, farm goods, green energy, small cars and bikes. Crucial items including life and medical insurance, life saving drugs and food items including dairy products and bread have been made tax free.

**PIB/NET/0635**

**SHUKLA: ABHISHEK MP-I 05.09.2025**

**PM - HOME WORK**

Prime Minister Narendra Modi has said that teachers generally give homework to their students but he wants to give one "homework" to

teachers for a change, that is to lead campaigns along with their students to promote swadeshi products and give an impetus to "Make in India" and "vocal for local". In an interaction with National Teacher awardees, Mr Modi asked schools to celebrate such occasions as 'Swadeshi Day' or 'Swadeshi Week' when students would bring local products from their homes and share their stories. Prime Minister said, students should be encouraged to get swadeshi products from home, and there should be discussions on that. Students can also participate in marches in villages carrying placards rooting for swadeshi products. Such activities will create an atmosphere and encourage the citizens to use Made in India and be vocal for local products," he said.

Mr Modi also encouraged the use of indigenous materials in art and craft classes and school celebrations to nurture a lasting sense of pride in Indian-made goods. He emphasised discussions on the origin, makers, and national importance of swadeshi products to foster deeper awareness. The Prime Minister said that there should be boards outside every house and shop of 'har ghar swadeshi'. Referring to Mahatma Gandhi's legacy of promoting swadeshi, Mr Modi said it is now this generation's duty to complete that mission. Mr Modi called upon all teachers across the country to sow the seeds of self-reliance in every student and communicate its importance in simple language and local dialects. He urged teachers to inspire students to understand that a nation dependent on others can never progress as rapidly as its true potential allows. He cited the example of India spending over 1 lakh crore rupees annually on edible oil imports.

**PIB/NET/0557**

**GAURAV** **EP I**

**4.9.25**

**REV PM EU (with voice cast)**

Prime Minister Narendra Modi today held a joint telephone call with President of European Council Antonio Costa and President of European Commission Ursula von der Leyen. The leaders emphasized the role of India-EU Strategic Partnership in jointly addressing global issues, fostering

stability, and promoting a rules-based order for mutual prosperity. A report
(VC ENG SUPARNA)

*As the world's largest democratic forces, India and EU share a strong and close relationship built on trust, shared values, and a common vision for the future. The leaders also welcomed progress in bilateral relations in key sectors such as trade, technology, investment, innovation, sustainability, defence, security and supply chain resilience. They reaffirmed the shared commitment for an early conclusion of the India-EU FTA negotiations and implementation of the IMEEC corridor. The leaders also exchanged views on regional and global issues of mutual interest, including the efforts to bring an end to the conflict in Ukraine. Prime Minister Modi reiterated India's consistent support for peaceful resolution of the conflict and early restoration of peace and stability. Suparna Saikia, Akashvani News, Delhi.*

**<><>Suparna/2047 hrs**

**GAURAV EP-I 04.09.2025**

**GADKARI - ROAD SAFETY**

Road Transport and Highways Minister Nitin Gadkari has said that educating students in regional languages on road safety is a key step towards nurturing responsible citizens. Addressing the 7th edition of FICCI Road Safety Awards and Symposium 2025 in New Delhi, Mr Gadkari said, his Ministry is collaborating with Education Ministry to integrate road safety lessons into school and college curriculum across all regional languages. He emphasized the importance of collective responsibility and active public participation to bring down the number of road accidents. The Minister pointed out that 66 per cent of road accident fatalities in the country involve individuals aged 18 to 45 years. He said, government has implemented sleep and fatigue detection devices to prevent accidents caused by driver fatigue and drowsiness.

**(Byte - Nitin Gadkari)**

https://x.com/airnewsalerts/status/1963546474706554998

**<><>DRISHTI/DIPENDRA/1747 HRS**

**GAURAV::RZ EP-I 04.09.2025**

**SHIVRAJ-PUNJAB VISIT**

Union Agriculture and Farmers Welfare Minister, Shivraj Singh Chouhan visited flood-hit areas in Punjab's Amritsar and Gurdaspur districts and interacted with flood affected people, including farmers. Union Minister of State for Railways and Food Processing Industry, Ravneet Singh Bittu was also with him. Speaking to the media in Amritsar, the Agriculture Minister said Punjabis have always been at the forefront when it comes to serving the country and humanity. However, he said that today, Punjab is facing a difficult time due to floods and several villages have been impacted, fields are inundated and normal life has been disrupted.

He said he has been sent by the Prime Minister to take stock of the situation and assured that the Centre fully stands with the people of Punjab in this hour of crisis. He stated that two central teams, comprising various departments including agriculture, rural development, roads, finance, and energy sector have reached Punjab to assess the situation arising out of floods and will submit a report to the Centre. Earlier, Punjab Governor, Gulab Chand Kataria submitted a detailed flood report for five Punjab districts - Amritsar, Pathankot, Gurdaspur, Tarn Taran and Ferozepur, to the Agriculture Minister and briefed him about the prevailing flood situation.

<><><><>**RAJESH BALI/ JALANDHAR/ MAIL/ 1720 HRS.**